

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

17 జూన్ 2025 పేజీలు : 08

మంగళవారం


### తల్లికి వందనం అమలు..

## ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**




ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు అందించి వారి విద్యాభ్యాసానికి బాటలు వేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నేడు రాష్ట్రంలో విద్యార్థుల తల్లిదండ్రుల కళ్ళల్లో సంతోషం నింపిన మంత్రివర్యులు నారా లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. లక్షలాది మందికి మంచి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలు సరికాదన్నారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి కింద 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చిందన్నారు. అలాగే గత ప్రభుత్వం రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే.. మా ప్రభుత్వం రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని, వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారని, మరి మిగతా రూ.2 వేలు వైసీపీ నాయకుల జేబుల్లోకి పోయాయా.. అని ప్రశ్నించారు. గత

-మిగతా 2లో

### నెరవేరబోతున్న మంత్రి నారాయణ

## మహా సంకల్పం



- 23న వీఆర్ హైస్కూల్ పునః ప్రారంభం
- ఒక్క రోజులోనే వెయ్యి మందికి అడ్మిషన్లు
- 85శాతం వీఆర్ హైస్కూల్లో ఆధునీకరణ పనులు పూర్తి
- ఆధునీకరణ పనులను పరిశీలించిన మంత్రి కుమార్తె పొంగూరు షరణి

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

నిరుపేద విద్యార్థులకు అధునాతన సాంకేతికతతో డిజిటల్ విద్యను అందించాలన్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మహా సంకల్పం మేరకు నిర్మిస్తున్న వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులు 85శాతం మేర పూర్తయినట్లు మంత్రి కుమార్తె షరణి తెలిపారు. నెల్లూరు వీఆర్ హైస్కూల్లో జరుగుతున్న డిజిటల్ ఎక్విప్‌మెంట్‌ను మంత్రి నారాయణ కుమార్తె షరణి సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. తరగతి గదుల్లో ఏర్పాటు చేయాల్సిన ఫర్నిచర్, పెయింట్స్‌పై ఆమె పలు సూచనలు చేశారు. వీఆర్ హైస్కూల్‌కి నియమించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో షరణీ మాట్లాడారు. గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న స్పోర్ట్స్, ప్లే ఎక్విప్‌మెంట్‌లను ఆమె పరిశీలించారు. తమ పిల్లల కోసం విశేషంగా కృషి చేస్తున్న షరణికి అడ్మిషన్ల కోసం వచ్చిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ.. వీఆర్ స్కూల్ ఆధునీకరణ బాధ్యత తీసుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఆధునీకరణ పనులు చివరిదశకు వచ్చాయని తెలిపారు. పేదలైన పిల్లలకు

-మిగతా 2లో





### బుచ్చి అభివృద్ధికి

## కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి
- ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- త్వరలోనే వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సోమవారం బుచ్చి పంచాయతీలోని 20వ వార్డు రామచంద్రాపురంలో ఆమె పర్యటించారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన డ్రైనేజీకి ఆమె శంకుస్థాపన చేశారు. ముందుగా 20 వార్డుకు

-మిగతా 2లో



## యోగాతో.. దీర్ఘాయుష్షు

### ఇంచార్జి కలెక్టర్ కార్తీక్



**రాపూరు, మేజర్‌న్యూస్ :**

మానవుని దీర్ఘాయుష్షుకు దివ్యౌషధం యోగా అని జాయింట్ కలెక్టర్ కార్తీక్ యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతమైన పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో

-మిగతా 2లో

### కాకాణి బెయిల్ పిటిషన్ విచారణ

## 18కి వాయిదా

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :**



మాజీ మంత్రి, వైసీపీ నాయకులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ పిటిషన్ విచారణను ఈ నెల 18కు వాయిదా వేస్తూ నెల్లూరు 5వ అదనపు జిల్లా జడ్జి (ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక జడ్జి) సరస్వతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాకాణి గోవర్ధన్ బెయిల్ పిటిషన్‌పై సోమవారం పోలీసులు తరపున స్పెషల్ పీపీ తన వాదనలు వినిపించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో స్పెషల్ పీపీ దగ్గర బంధువు మరణించినందున వాదనలకు మరో రోజు వాయిదా వేయాలని కేసులోని దర్యాప్తు అధికారి కోర్టులో మెమో దాఖలు చేశారు. దీంతో బెయిల్ అప్లికేషన్ విచారణను వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు చేశారు.

# తల్లికి వందనంతో విద్యార్థులు.. తల్లిదండ్రులు ఆనందం

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు నెరవేరుసుందని ఏఎస్ పేట మండల టిడిపి నాయకులు మాజీ రాజవోలు సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా తల్లులకు నగదు ఖాతాలో జమ చేయడంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. సోమవారం మండల కేంద్రమైన ఏఎస్ పేట గ్రామ సచివాలయంలో సర్పంచ్ తాజున్నీసా, నాయకులు షేక్ జిలాని బాషా ఆధ్వర్యంలో తల్లికి వందనం ద్వారా లబ్ది చేకూరిన విద్యార్థుల తల్లిదండ్రులు, మండల టిడిపి నాయకులు కలిసి సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కూటమి నేతల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కాటంరెడ్డి నరసింహారెడ్డి, మండల కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వందని ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ పథకం అమలు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేశారని తెలిపారు. విద్య కు పెద్దపీట వేస్తూ ఏ పిల్లవాడూ విద్యకు దూరం కాకూడదన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, నిన్న తల్లికి వందనం అమలు చేసి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లక్షలాది మంది కళ్లలో వెలుగులు నింపారన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వంద నం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుందన్నారు. త్వరలోనే రైతుల సంక్షేమం కోసం ఏడాదికి 20 వేలు అందించే అన్నదాత సుఖీభవ, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తుంద న్నారు. ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16 వేల పోస్టులను భర్తీ చేస్తున్నారని, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిడర్లు అందిస్తూ సంక్షేమానికి మళ్లీ ఊపిరి పోసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. తమ తమ ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయడాన్ని ప్రస్తావిస్తూ ఉబ్బితబ్బిబ్బయ్యారు. కూటమి ప్రభుత్వానికి సర్వదా రుణపడి ఉంటామని వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, నాయకులు షేక్ షబ్బీర్, సుబ్బారెడ్డి, నరసయ్య, షేక్ ఖాదర్‌బాషా, మదన్నయ్య, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుచ్చి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



(మొదటి పేజీ తరువాయి)

చేరుకున్న ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం డ్రైనేజీకి శంకుస్థాపన చేసి 20 వార్డులో వసతులపై పరిశీలించారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 20 వార్డు రామచంద్రాపురంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. 10 లక్షల నిధులతో డ్రైనేజీ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రజల కనీస అవసరాలను అనుగుణంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. స్థానికంగా స్మశానానికి ప్రహరీ లేని విషయాన్ని స్థానికులు తమ దృష్టికి తెచ్చారని, త్వరలోనే ప్రహరీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అలాగే స్థానికంగా ప్రజలకు అందుబాటులో సచివాలయం లేనందున సుదూర ప్రాంతానికి వెళ్లాల్సి వస్తోందని, ప్రభుత్వ అధికారులతో సంప్రదించి సచివాలయం ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. త్వరలోనే వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో బుచ్చి ఛైర్పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, తహసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు శ్రీదేవి, బెలూం మల్లారెడ్డి, టిడిపి బుచ్చి మండల రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, గౌరవ అధ్యక్షులు టంగుటూరి మల్లారెడ్డి, టిడిపి నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంపీ శేషయ్య, బత్తుల హరికృష్ణ, మోర్ల మురళి, కోడూరు కమలాకర్ రెడ్డి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో.. దీర్ఘాయుష్షు

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్లాదకర ప్రకృతి ఒడిలో నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ కార్తీక్ హాజరు కాగా, అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు, జిల్లాస్థాయి అధికారులు, విద్యార్థులు, యోగాభ్యాసకులు పాల్గొని ధ్యానం, యోగాసనాలు ఆచరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. చిన్నా పెద్దా అందరూ కుటుంబ సమేతంగా యోగాను ప్రతిరోజూ సాధన చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రతిరోజు యోగా చేస్తారని చెప్పారు. యోగాను ప్రాధాన్యతను అందరికీ తెలిసేలా పాఠ్యాంశాల్లో కూడా చేర్చనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. యోగాతోనే మెరుగైన ఆరోగ్యం, క్రమశిక్షణ కలిగిన జీవనవిధానం అలవడుతుందన్నారు.

జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రజలందరిని సన్నద్ధం చేయడానికి జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మానసికంగా, శారీరకంగా అద్భుత ప్రయోజనాలు కలిగించే యోగాను ప్రతిఒక్కరూ తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ కూడా యోగాను ఒక దినచర్యగా మార్చుకోవాలనేది యోగాంధ్ర కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా ఇన్‌చార్జి కలెక్టర్ చెప్పారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున జిల్లాలో సుమారు 7 వేల ప్రదేశాల్లో 5వేలకు పైగా శిక్షకులతో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాల్లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి ఉషశ్రీ, జిల్లా నోడల్ అధికారి, క్రీడాప్రాధికారసంస్థ అధికారి యతిరాజ్, ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని, డిసివో గుర్రప్ప, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ వెంకటరమణ పాల్గొన్నారు.




### నెరవేరబోతున్న మంత్రి నారాయణ

# మహా సంకల్పం



(మొదటి పేజీ తరువాయి)

మంచి చదువు అందించాలని తల్లిదండ్రులు ఆశపడతారని, కానీ ఆర్థిక పరిస్థితుల వల్ల వారు రాజీపడుతారన్నారు. అటువంటి వారి పిల్లల కోసమే మా నాన్న వీఆర్ హైస్కూల్‌ను ఆధునీకరిస్తున్నారని తెలిపారు. అంతర్జాతీయ విద్యా ప్రాణాలతో వీఆర్ హై స్కూల్ సిద్ధం అవుతోందన్నారు. ఈనెల 23న స్కూల్ ప్రారంభం జరుగుతుందని తెలియజేశారు. కేవలం ఒక్క రోజులోనే అడ్మిషన్స్ క్లోజ్ అయ్యాయన్నారు. ఇప్పటికీ కొంతమంది పేరెంట్స్ అడ్మిషన్స్ కోసం వస్తున్నారని తెలిపారు. రూమ్స్ కెపాసిటీ మేరకే అడ్మిషన్స్ జరిగాయని చెప్పి పంపుతున్నామన్నారు. డిజిటల్ విద్యే లక్ష్యంగా క్లాస్‌రూమ్స్ సిద్ధం అవుతున్నాయని చెప్పారు. చదువులపై పిల్లలకు ఏకాగ్రత కుదిరేలా క్లాస్ రూమ్స్‌ని తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. నర్సరీ నుంచి 9వ తరగతి వరకూ తొలి ఏడాది అడ్మిషన్స్ జరిగాయన్నారు. భవిష్యత్తులో ఇంటర్ వరకూ ఇక్కడే చదివే అవకాశం కల్పించబోతున్నామని తెలిపారు. ఎంతో మంది పేదపిల్లలు వీఆర్ హైస్కూల్ నుంచి ఉన్నతస్థాయికి వెళతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మా నాన్న నారాయణ సంకల్పం ఖచ్చితంగా నెరవేరుతుందని పొంగూరు షరణి తెలిపారు.

# తల్లికి వందనం అమలు.. ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంలో కుటుంబంలో ఒక్కరికే ఈ పథకాన్ని అమలు చేశారని, కానీ నేడు ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ వర్తింపజేస్తున్నారన్నారు. లబ్ధి పొందిన వారిలో బీసీలు 29.82 లక్షల మంది, ఎస్సీ విద్యార్థుల 11.76 లక్షల మంది, ఎస్టీ విద్యార్థులు 4.26 లక్షల మంది, మైనారిటీ విద్యార్థులు 66500 మంది, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 8.4 లక్షల మంది ఉన్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ది చేకూరుస్తోందని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి/సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారని, కానీ నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అలాగే 1వ తరగతి లోను, ఇంటర్ ఫస్టియర్ లోను చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేస్తారని చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఇప్పటికే దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తున్నామని, 204 అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపుతున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకవైపు అభివృద్ధికి, మరోవైపు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.

# మరో రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం కాకాణి ప్రయత్నం.. 19న విచారణ

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్‌పోస్ట్ పెట్టి తన మనుషుల ద్వారా వాహనదారుల నుంచి అక్రమంగా డబ్బు వసూలు చేశారని కాకాని గోవర్ధన్ రెడ్డిపై నమోదైన క్రిమినల్ కేసులో తనను అరెస్టు చేయరాదంటూ కాకాణి యాంటిసిపేటరీ బెయిల్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను నెల్లూరు జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ సోమవారం నాటికి వాయిదా వేశారు. అలాగే వెంకటాచలం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కనుపూరు చెరువులో తన మనుషుల ద్వారా గ్రావెల్ అక్రమంగా తరలించారనే ఆరోపణలపై కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదైన క్రిమినల్ కేసులో దాఖలు చేసిన యాంటిసిపేటరీ బెయిల్ పిటిషన్ విచారణ కూడా ఈనెల 19కి వాయిదా వేస్తూ నెల్లూరు 4వ అదనపు జిల్లా జడ్జి కే.శ్రీనివాసరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# వడ్డెర్లంతా ఐకమత్యంతో ఏకతాటిపైకి రావాలి

- జులై 27,28 తేదీల్లో ప్రథమ రాష్ట్ర మహాసభలు
- కులబాంధవులంతా హాజరై విజయవంతం చేయాలి
- ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్




**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** అనాదిగా ఓటు బ్యాంకుగానే పరిమితమవుతూ.. అన్ని రంగాల్లో వెనుకబాటు తనానికి గురవుతున్న వడ్డెర్లంతా చైతన్యవంతులై ఐకమత్యంతో ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ప్రముఖ న్యాయవాది, ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ పిలుపునిచ్చారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, గోనుపల్లి వడ్డిపాళెంలో కులబాంధవుడు చల్లా గురవయ్య అధ్యక్షతన ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం గ్రామస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలో జులై 27, 28 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం ప్రథమ రాష్ట్ర మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా కులబాంధవులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గోనుపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో గ్రావెల్, కంకర క్వారీలు ఎక్కువగా వడ్డెర్ల పేరుతో ఉన్నాయని, సదరు క్వారీలన్నింటిలోనూ పెత్తందార్ల హవా ఎక్కువగా సాగుతుండటంతో యజమానులైన వడ్డెర వృత్తిదారులే కూలీలుగా పనిచేయాల్సిన దుస్థితి పట్టిందన్నారు. ప్రమాదవశాత్తు మరణించినా.. అంగ వైకల్యానికి గురైన కుటుంబాలను యాజమాన్యాలు గానీ, ప్రభుత్వాలు గానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పెత్తందార్లు మాత్రం యథేచ్ఛగా క్వారీల్లోని సంపదను దోచుకుతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి రూ.25 లక్షలు, అంగవైకల్య బాధిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, క్వారీలు, గుట్టలపై నిజమైన హక్కుదారులైన వడ్డెర వృత్తిదార్లకు హక్కును కల్పిస్తూ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గోనుపల్లి–పెంచలకోన మార్గ మధ్యంలో సర్వే నెంబరు 226/2ఎ/2ఎఫ్ ఉన్న రెండున్నర ఎకరాల భూమిలో తాగునీటి బావిని ఏర్పాటు చేసుకున్న వడ్డెరులు వలెపు కృష్ణయ్య తండ్రి, తాతల హయాం కమిటీలుగా ఏర్పడి ప్రతి ఏటా 7 పెంచలకోన బ్రహ్మోత్సవాల సమయంలో తరతరాల నుంచి అన్నదాన సత్రాన్ని, ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈక్రమంలో సంబంధిత భూమికి పట్టా మంజూరు చేయాలని, ప్రహరీ గోడ నిర్మించి, అందులో ఉన్న అన్నదాన సత్రానికి.. కళ్యాణ మండపాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు అనేక పర్యాయాలు అర్జీలు సమర్పించుకోవడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వాలు మారుతున్నా.. కొత్తగా ఎమ్మెల్యేలు వస్తున్నా.. గోనుపల్లి గ్రామ వడ్డెర ప్రజల చిరకాల కార్యాచరణ అమలుకు నోచుకోకపోడం బాధాకరమన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే అక్రమ కేసులతో భయాందోళనలకు గురి చేస్తుండటం అన్యాయమన్నారు. సమావేశంలో వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోటకొండ వెంకటేష్, నాయకులు బెల్లంకొండ వెంకటకృష్ణయ్య, చల్లా గురవయ్య, గుంజి నరాగరాజు, గుంజి సుబ్బచెంచయ్య, చల్లా పిచ్చయ్య, అచ్చి మల్లెంకొండయ్య, వలెపు వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నరసింహులు, చల్లా శివయ్య, చల్లా పెంచలయ్య, గుంజి పిచ్చయ్య, వల్లెపు నాగమ్మ, చల్లా పద్మమ్మ, తిరుపతి నీరజ, అచ్చి చిన్నమ్మ, తమ్మిశెట్టి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా పార్టీ కమిటీలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పార్టీ నిబంధనలకు అనుగుణంగా వార్డు, గ్రామ, మండల కమిటీలను ప్రకటిస్తామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నియమించిన పరిశీలకులతో సోమవారం నగరంలోని వీపీఆర్ నివాసంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ విధి విధానాలపై చర్చించారు. కమిటీలను ప్రకటించే విషయంలో అనుసరించాల్సిన విధివిధానాలు, ఇతర అంశాలపై మాట్లాడారు. పార్టీ విధేయులకు, పార్టీకి సేవలందించిన వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయం తీసుకోనున్నారు. ఆయా మండలాధ్యక్షులు, మండల నాయకుల సమన్వయంతో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలం టౌన్ పరిశీలకులు మామిడాల మధు, బుచ్చిరూరల్ పరిశీలకులు మీదూరి ప్రశాంత్ కుమార్, కోవూరు మండల పరిశీలకులు దామవరపు సుబ్బారావు, కొడవలూరు మండల పరిశీలకులు కువ్వారపు బాలాజీ, విడవలూరు మండల పరిశీలకులు దర్శి హరికృష్ణ, ఇందుకూరుపేట మండల పరిశీలకులు కాకర్ల తిరుమల రావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, వీరేంద్ర నాయుడు, వింజం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందే శ్రీనివాసులుకు ఆత్మీయ సత్కారం




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు లోని టౌనుహాలు లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా నగరానికి చెందిన ఎస్.వి.ఆర్.స్కూలు కరస్పాండెంట్, సమాజ సేవకులు అందే శ్రీనివాసులు చేస్తున్న సామాజిక సేవల్ని గుర్తిస్తూ సోషల్ సర్వీసులో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా అభినందన సభ జరిగింది. రాష్ట్రపతి అవార్డు గ్రహీత లయన్ డాక్టర్ ఎ.నటరాజ్ మాట్లాడుతూ స్కూలు నడుపుతూ అందే శ్రీనివాసులు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని తెలియజేశారు. లయన్ డాక్టర్ ఎస్.రామచంద్రరావు చేతుల మీదుగా అభినందించడం జరిగింది. ఈకార్యక్రమంలో బి.రమేష్ బాబు, రచయిత మురళీమోహన్ రాజు, బొనిగిఆనందయ్య, షేక్ రియాజ్ బాషా, డాక్టర్ చీదరాల చెన్నయ్య, ఎస్.ఎస్.యాదవ్, కరస్పాండెంట్ చిల్లర శశిధర్, వ్యాఖ్యాత సత్యనారాయణ, రమణయ్య, రవి గోగుల పల్లి, జోష్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు

### అభిమానాన్ని చాటుకున్న చెంచలబాబు యాదవ్




**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** విద్యాభివృద్ధి ప్రధాత, ఏపీ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జన్మదినం సందర్భంగా సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీ చైర్మన్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈక్రమంలోనే శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేసిన చెంచలబాబు తన అభిమానాన్ని చాటుకున్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమ కొరకు అనుక్షణం పరితపిస్తున్న ఏపీ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అందిస్తున్న నిస్వార్థ ప్రజాసేవలకు యావత్ ప్రజానీకం బ్రహ్మరథం పడుతుండటం గర్వకారణమన్నారు. మనసున్న మంచి మనిషి. అభివృద్ధి ప్రధాత, ఏపీ రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్థిలాలని, విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో మరెన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని తన ఇష్టదైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి వారిని కోరుకుంటున్నట్లు పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ తెలిపారు.

## 'చంద్రన్న పార్కులో బాట'పై సమీక్షించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 29 పార్కులకు సంబంధించి రూ.7 కోట్ల నిధులు మంజూరు కావడంతో ఈ పనుల శంకుస్థాపనలకు సంబంధించి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు కార్పొరేషన్ అధికారులతో సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్‌లో కీలకమైన పార్కులన్నీ ఈ నిధులతో కొత్త రూపు సంతరించుకుంటున్నాయని పేర్కొన్నారు. మొత్తం 29 పార్కులకు సంబంధించి ఏయే తేదీలలో శంకుస్థాపన చేయాలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే నిర్ణయించారు. అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. 18, 19, 20 తేదీల్లో అత్యంత ఘనంగా వీటిని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, నగర కార్పొరేషన్ ఈఈ శేషగిరిరావు డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డి చేతుల మీదుగా ఘనంగా పెట్రా స్టీల్ డోర్ అండ్ విండోస్ ప్రారంభం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్థానిక మాగుంట లేఔట్‌లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా నూతనంగా పెట్రాస్టీల్ డోర్ అండ్ విండోస్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ వద్ద అత్యంత నాణ్యత పరమైన స్టీల్ డోర్ అండ్ విండోస్ తక్కువ ధరలకే లభిస్తున్నాయని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరవ శీను, పెట్రా అధినేత కలీమ్ పాల్గొన్నారు.



## గురప్ప స్వామికి సోమవార ప్రత్యేక పూజలు

**వింజమూరు మేజర్ న్యూస్ :** వింజమూరు నడుమూరు లో వేంచేసియున్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ తల్లి నాగవరపమ్మ అమ్మవార్లకు సోమ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురవారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకం కార్యక్రమాలు జరిపించారు. ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి స్వామి వారి కార్యక్రమాలలో భాగస్వాములై తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

---

## మహిళా సంరక్షణ చట్టాలపై విద్యార్థినీలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### సీ.హెచ్.కృష్ణారెడ్డి సీఐ మహిళా పోలీస్ స్టేషన్



**నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్):** మహిళా సంరక్షణ చట్టాలపై విద్యార్థినీలందరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మహిళలకు అత్యవసర సమయాలలో అభయాస్త్రం గా పనిచేస్తున్న శక్తి యాప్ ను తమ మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవాలని,బాల బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్సో యాక్ట్ వంటి కఠిన చట్టాలను అమలు చేస్తామని, మానవ అక్రమ రవాణా చేసే ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సి.హెచ్. కృష్ణారెడ్డి తెలిపారు.నెల్లూరు జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్,ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సి.హెచ్. రామారావు ఆధ్వర్యంలో నెల్లూరు నగరం తల్పగిరి కాలనీలోని దిలీప్ నర్సింగ్ కాలేజీ లో సోమవారం నర్సింగ్ విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మహిళా సంరక్షణ చట్టాలు, ఫోక్సో యాక్ట్, శక్తి యాప్, మానవ అక్రమ రవాణా, ఆన్లైన్ మోసాలు,బాల్య వివాహాలు తదితర అంశాలపై నర్సింగ్ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్టియు ఏఎస్ఐ లు వై . శ్రీహరి, డి. సతీష్, నర్సింగ్ కాలేజీ సెక్రటరీ డా" ఈ.ప్రభుదాసు, ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర సిబ్బంది టీవీఎస్ రాంబాబు పాల్గొన్నారు.

---

## జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్):** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని చింతా రెడ్డిపాలెం నందు ఆనం విజయకుమార్ రెడ్డి కార్యాలయం లో కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన వైఫల్యాల పై వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

---

### ⊣ విజయదశమి నాటికి ⊢

# లబ్ధిదారులకు గృహాలు అందజేస్తాం

### కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు, కార్పోరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసి, విజయదశమి నాటికి బి, సి కేటగిరీల డబల్ బెడ్ రూమ్ గృహాలను లబ్ధిదారులకు అందించనున్నామని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు పి.నారాయణ ఆదేశాల మేరకు గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయనున్నామని తెలిపారు. వివిధ కారణాలవల్ల లబ్ధిదారులకు కొన్ని గృహాలు మంజూరు కాలేదని, వాటికోసం గతంలో చెల్లించిన మొత్తాలను తిరిగి లబ్ధిదారులకు అందిస్తామని కమిషనర్ వెల్లడించారు. ఏ కేటగిరి విభాగంలో గృహాలు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు స్వాధీనం చేసుకొని లబ్ధిదారులకు నోటీసులు అందజేస్తున్నామని, నోటీసులకు స్పందించని లబ్ధిదారులకు చెందిన గృహాలను ఇతర లబ్ధిదారులకు క్రమపద్ధతిలో కేటాయిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

అనుమతులు లేని భవన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ఇప్పటివరకు 25 భవనాలకు సంబంధించి జిల్లా కోర్టులో పిటిషన్లు దాఖలు చేశామని, క్రిమినల్ చర్యల కోసం సమన్లు కూడా సంబంధిత యజమానులకు జారీ అయ్యాయని కమిషనర్ వెల్లడించారు. అనుమతులు లేని నిర్మాణాలు, అక్రమ కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

పెంపుడు కుక్కల నిర్వహణలో యజమానులు ప్రత్యేక దృష్టి సారించాలని, బహిరంగ ప్రదేశాలు, వీధులలో వాటిని వదిలివేయరాదని కమిషనర్ సూచించారు. వీధి కుక్కల దాడులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో నగర వ్యాప్తంగా కఠినమైన ఆంక్షలను అమలు చేస్తున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయం నుంచి లైసెన్సు, వ్యాక్సినేషన్ తీసుకుని ఉండాలని, యజమానుల గృహ ప్రాంగణం పరిధిలో మాత్రమే పెంపుడు జంతువులు సంచరించేలా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వర్షాకాలం నేపద్యంలో అన్ని అండర్ బ్రిడ్జిలలో వరద నీరు చేరి రాకపోకలకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ఆత్మకూరు బస్టాండు, మాగుంట లేఔట్, రామలింగాపురం బ్రిడ్జి ప్రాంతాలలో వరద నీటిని మోటార్ల ద్వారా తోడేసేందుకు ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది సిద్ధంగా ఉన్నారని కమిషనర్ స్పష్టం చేశారు. విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 9, ఆప్కాస్ 3, ఇంజనీరింగ్ 5, ఎస్టాబ్లిష్మెంట్ 9, టిడ్కో హౌసింగ్ 18, రెవెన్యూ 5, టౌన్ ప్లానింగ్ 5, పబ్లిక్ హెల్త్ 5, మొత్తం 59 అర్జీలను కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. నిర్దేశించిన సమయంలోపు సమస్యలన్నిటిని పరిష్కరించాలని విభాగాల ఉన్నతాధికారులను కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఇ రామ్మోహన్రావు, టౌన్ ప్లానింగ్ సిపి హిమబిందు, సెక్రటరీ శ్రీలక్ష్మి, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## మొన్న ముగ్గురు... నేడు ముగ్గురు గంజాయి విక్రయిదారులు అరెస్ట్

**70 వేలు విలువచేసే 3.5 కేజీల గంజాయి స్వాధీనం**

**గంజాయి పై ఉక్కు పాదం మొక్కుతున్న సంతపేట పోలీసులు**

**జిల్లా ఎస్పీ అభినందనలు**




**నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్):** గత శుక్రవారం ముగ్గురు వ్యక్తులు సంత పేట పోలీస్ స్టేషన్ పరిధిలోగంజాయి విక్రయిస్తూ అరెస్టు కాగా అదే కోవలో మరో ముగ్గురు ఆదివారం రైల్వే స్టేషన్ పడమర వైపు ఉన్న ఖాళీ స్థలం దగ్గర నిషేధిత గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే..చెడు వ్యసనాలకు బానిసలై అక్రమంగా డబ్బు సంపాదించాలా అనే ఉద్దేశంతో ఒరిస్సా రాష్ట్రంలో నిషేధిత గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఇక్కడ ఎక్కువ రేటుకి విక్రయించవచ్చు అన్న ఆలోచనతో బపి సాహూ (33) గబాపడర్ గ్రామము, ఒరిస్సా.. ప్రస్తుత నివాసం ముత్తుకూరు, షేక్ మాభాష(38) కామాక్షి నగర్,సంతపేట. షేక్ రఫీ (44) మన్సూర్ నగర్. అను ముద్దాయిలు ఒరిస్సా నుంచి తెచ్చిన నిషేధిత గంజాయి ని ఆదివారం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో విక్రయిస్తుండగా.. సమాచారం అందుకున్న సంతపేట పోలీస్ స్టేషన్ సిఐ జి.దశరథ రామారావు మరియు వారి సిబ్బంది చాకచక్యంగా నిందితులను పట్టుకొని వారి దగ్గర నుంచి 70 వేలు విలువచేసే 3.5 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు, వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సోమవారం ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలతో తమ స్టేషన్ పరిధిలో నిషేధిత గంజాయి పై ఉక్కు పాదం మోపుతామని. అమ్మిన వారిని కొనుగోలు చేసిన వారి పై గట్టి చర్యలు ఉంటాయని అదేవిధంగ యువత ఈ గంజాయికి అలవాటు పడి తమ ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ముద్దాయిలను పట్టుకోనుటలో చాకచక్యం ప్రదర్శించిన సంతపేట సిఐ దశరథ రామారావు, ఎస్సై బాలకృష్ణ, ఏఎస్ఐ శ్రీహరి, హెచ్ సి లావణ్య కుమార్, మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ప్రత్యేకంగా అభినందించారు.

---

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సామాజికవేత్త మాలకొండ రెడ్డి




**వింజమూరు మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా జీవించవచ్చునని లోక్ ఆదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన భారతదేశం నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులు పౌరులు ప్రజాప్రతినిధులు యోగ పై అవగాహన పెంచుకొని నిరంతరం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని తెలిపారు స్వామి వివేకానందుడు చెప్పిన ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన వజ్ర సంకల్పంతో యువతను ప్రోత్సహించడం ద్వారా వారు దేశ ప్రగతికి దేశ అభ్యున్నతికి కృషి చేస్తారని కలలు కన్నారు నేటి సమాజంలో వ్యాధులకు దూరంగా మానసిక ఒత్తులకు దూరంగా సంతోషంగా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి అంటే ప్రతి ఒక్కరు శారీరక వ్యాయామం కలిగి యోగా నిర్వహించడం ద్వారా మానసిక సంతోషం కలిగి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మనందరం కృషి చేయగలుగుతామని అలాగని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తామని తెలిపారు దీని కొరకు పౌరులు డాక్టర్లు మేధావులు ఆరోగ్యవంతమైన భారతావని నిర్మించడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు.

### పిజిఆర్ఎస్ లో స్వీకరించిన ఫిర్యాదులుపై

# త్వరితగతిన పరిష్కరించండి



**నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్):** జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా వ్యాప్తంగా 70 ఫిర్యాదులు అందాయి. ఉమెన్ పిఎస్ డిఎస్పి రామారావు ఫిర్యాదు దారుల నుంచి వినతులు స్వీకరించి, ఫిర్యాదు దారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి,ఎస్.బి-2 సి.ఐ శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...**

- దగదర్తి పరిధికి చెందినటువంటి వ్యక్తిని మరియు మరో 23 మందిని చిత్తూరుకు చెందిన స్వరూప్ అనే వ్యక్తి సాఫ్ట్వేర్ జాబ్ లు ఇప్పిస్తానని నమ్మించి సుమారు 40 లక్షలు తీసుకొని మోసం చేశాడని, ఉద్యోగాలు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని, అదేవిధంగా కోవూరు పరిధికి చెందిన మహిళ యొక్క కుమారునికి, కోవూరుకు చెందిన రోహిత్ అనే వ్యక్తి ఓ సాంకేతిక శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఆరు లక్షలు తీసుకొని మోసం చేశాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.
- కావలి రూరల్ పరిధికి చెందినటువంటి వృద్ధురాలిని తన భర్త చనిపోయిన తర్వాత తన చిన్న కుమారుడు కోడలు తిడుతూ కొడుతూ ఉన్నారని, కౌలు డబ్బులు ఇవ్వట్లేదని, ఇంటి డాక్యుమెంట్స్ తీసుకొని అసలు పట్టించుకోవడంలేదని తన బాగోగులు చూసుకోవడం లేదని విచారించి న్యాయం చేయాలని కోరారు.
- నవాబుపేట పరిధికి చెందిన మహిళను తన భర్త చెడు అలవాట్లకు లోనై, పుట్టింటి నుండి డబ్బులు తీసుకురావాలని శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడని తన గురించి తన పిల్లల బాగోగులను పట్టించుకోవడంలేదని అదేవిధంగా కలువాయి పరిధికి చెందిన మహిళను భర్త అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాలను చక్కదిద్దాలని కోరారు.
- ఇందుకూరుపేట పరిధికి చెందినటువంటి మహిళను తన భర్త మరణించి ఒంటరిగా ఉందని ఆసరాగా తీసుకొని అదే ప్రాంతానికి చెందిన అల్లాడి శీనయ్య అనే వ్యక్తి, తన మీద కన్నేసి చెడు ఉద్దేశంతో లోబర్చుకోవాలని, దుర్భాషలాడుతూ అసభ్యంగా తిడుతూ వేధించుచున్నాడని రక్షణ కల్పించాలని కోరారు.
- వేదాయపాలెం పరిధికి చెందిన తన తమ్ముడు కనిపించడం లేదని, కేసు నమోదు చేసి ఉన్నారని, ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.

# రోడ్లపై ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోండి

## కమిషనర్



**నెల్లూరు, కార్పోరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో రోడ్లను ఆక్రమిస్తూ చేపట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేని పక్షంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని తొలగించి వేస్తామని కమిషనర్ వై.ఓ నందన్ హెచ్చరించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక పొదలకూరు రోడ్డు, 28వ డివిజన్, 29వ డివిజన్ గాంధీనగర్ పార్కు ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు.
ఈ సందర్భంగా డివిజన్ల పరిధిలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను పర్యవేక్షించారు. డ్రైన్ కాలువలలో మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా ప్లాస్టిక్ కవర్లు, తదితర ఏలాంటి వ్యర్థాలు వేయకుండా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్ధాలను అందించేలా చర్యలు తీసుకుని, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. రోడ్లను ఆక్రమిస్తున్న మెట్లు, ర్యాంపులు ఇతర నిర్మాణాలను సచివాలయాల పరిధిలో గుర్తించి, తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ తెలిపారు. అనుమతుల మేరకు మాత్రమే భవన నిర్మాణాలను చేపట్టాలని, అనధికార, అక్రమ కట్టడాలను తొలగించేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. గాంధీనగర్ పార్కులో అవసరమైన అన్ని వసతులను కల్పించి నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. అవసరమైన మేరకు పచ్చదనాన్ని మరింతగా పెంచి పార్కులో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.

### బదిలీపై వెళ్తున్న సమాచార శాఖ డిడి సదారావును

# ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో సమాచార శాఖ డిడి సదారావు విశేష కృషి చేశారని జర్నలిస్ట్ యూనియన్ నేత ఇసనాకుల మల్లికార్జున్ అన్నారు. సోమవారం బదిలీపై విశాఖపట్నం కి వెళుతున్న డిప్యూటీ డైరెక్టర్ సదారావును నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ ( ప్రెస్ క్లబ్) లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిడి సదారావు మాట్లాడుతూ బదిలీ పై వెళ్లడం కాస్త బాధగా ఉన్నప్పటికి ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం అన్నారు.. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా దృష్టికి తీసుకుని వస్తే పరిష్కార మార్గం చూపుతానని చెప్పారు. బదిలీపై వెళ్లిన నెల్లూరు జిల్లా జర్నలిస్టు సేవలను మరవలేనని పేర్కొన్నారు. తానువిశాఖపట్నం కి వెళ్లిన సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని వాటికి పరిష్కారం చూపుతానని చెప్పారు. రెండేళ్లపాటు నెల్లూరు జిల్లాలో పనిచేశానని మనకు ప్రతి ఒక్క జర్నలిస్ట్, అధికారులు సహకరించడం సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సదారావుని, వివిధ ఛానల్ కు సంబంధించిన స్టాఫ్ రిపోర్టర్లు, స్టాఫ్ కెమెరామెన్లు, జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్ట్ నాయకుడు ఇసనాకుల మల్లికార్జున్ మాట్లాడుతూ రెండేళ్ల పాటు జిల్లాలో పనిచేసిన సదారావు జర్నలిస్టులను కుటుంబ సభ్యులుగా భావించారని. వారి సమస్యలను పరిష్కరించడంలో ఆయన తీసుకున్న చొరవ గతంలో ఎవరూ తీసుకోలేదని కొనియాడారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం శక్తి మేర ప్రయత్నం చేశారని ఎన్నో సందర్భాల్లో జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 10 టీవీ స్టాఫ్ రిపోర్టర్ దేవకుమార్, బిగ్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ సురేంద్ర, సివిఆర్ స్టాప్ రిపోర్టర్ తిరుమల శెట్టి రమేష్ బాబు, ఎన్ టివి స్టాఫ్ రిపోర్టర్ నారాయణ, పి టి ఐ స్టాఫ్ రిపోర్టర్ డేవిడ్, ఏ ఎన్ ఐ స్టాఫ్ రిపోర్టర్ బాలు, స్టాప్ కెమెరామెన్లు షహీద్, ప్రవీణ్, హుస్సేన్, రోహిత్, మనోజ్, భరత్, సురేంద్ర, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

### ఆగంతకుల ఫేక్ కాల్స్ నమ్మి

# చెల్లింపులు చేయవద్దు

## కమిషనర్ వై.ఓ నందన్

**నెల్లూరు, కార్పోరేషన్ , మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన పన్నులను క్యూఆర్ కోడ్ ద్వారా సులభతరంగా చెల్లించవచ్చు అంటూ కొంతమంది ఆగంతకులు ఫేక్ కాల్స్ చేసి మోసగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రజలు ఎవరు ఇలాంటి వాటిని నమ్మి చెల్లింపులు చేయవద్దని కమిషనర్ సూచించారు. ఈ మేరకు కమిషనర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు స్పష్టం చేశారు. ట్రేడ్ లైసెన్సు చెల్లింపుకు సంబంధించి ఇటీవల పొగతోటలోని ఒక ఆసుపత్రికి ఆగంతకులు ఫేక్ కాల్ ద్వారా సంప్రదించి, సులభతరంగా పన్నులు చెల్లించేందుకు తాము పంపుతున్న క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లించవలసిందిగా కోరినారని ఆసుపత్రి నిర్వాహకులకు అనుమానం వచ్చి వారు తమ దృష్టికి తీసుకువచ్చారని కమిషనర్ వివరించారు. నెల్లూరు నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, కొళాయి పన్ను, ట్రేడ్ లైసెన్సు, ఖాళీ స్థలం పన్నులను ప్రధాన కార్యాలయంతో పాటు స్థానిక సచివాలయాలలో చెల్లించవచ్చని, అదేవిధంగా ఆన్లైన్ విధానంలో పన్నులను చెల్లించవచ్చని కమిషనర్ తెలియజేశారు.
గుర్తు తెలియని ఆగంతకులు ఫోన్ చేసి క్యూఆర్ కోడ్ తదితర మాధ్యమాల ద్వారా చెల్లింపులు చేయమని డిమాండ్ చేసిన సందర్భంలో కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ 18004251113 కు ఫిర్యాదు చేయాలని కమిషనర్ సూచించారు.

### రైతు సేవ కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకోండి.

### మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి.



**ముత్తుకూరు,( మేజర్ న్యూస్) :** మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకుం టేనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి రైతులకు సూచించారు. సోమవారం రైతు సేవ కేంద్రాల్లో అర్హత కలిగివున్న రైతులు ఈకేవైసీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ నిర్వహించింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడారు. 3747 మంది రైతులు ఈ పథకానికి అర్హతగా ఉన్నారని రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈనెల 18 తేదీ లోపు రైతు సేవా కేంద్రాల్లో చేయించుకుంటేనే లబ్ధి చేకూరుతుందని ఏవో పేర్కొన్నారు. రైతు కుటుంబానికి ఒకరికి మాత్రమే సంవత్సరానికి 20వేల రూపాయలు పీఎం కిసాన్ తో కలిపి వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ పంట సాగుల ఖర్చు కోసం రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అర్హత ఉండి కూడా ఇంకా కొంతమంది రైతుల పేర్లు అన్నదాత సుఖీభవ పోర్టల్ లో కనిపించని ఎడల రైతులకు త్వరలో అవకాశం ఇస్తారని రైతు సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని అవకాశం కల్పించినప్పుడు ప్రయోజనం చేకూరే విధంగా చూస్తామన్నారు.

### డిఐపిఆర్ఓ గా శివశంకర్ బాధ్యతలు స్వీకరణ



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన ఏ. శివశంకర్ రావు. వీరు ప్రస్తుతం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ గా ఇదే కార్యాలయం లో పనిచేస్తున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న కే సదారావును విశాఖపట్నం డి ఐ పి ఆర్ ఓ గా బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వపరంగా సేవలను అందిస్తానని బాధ్యతల స్వీకరణ సందర్భంగా డి ఐ పి ఆర్ ఓ శివశంకర్ తెలిపారు.

# సైదాపురం జడ్పీ హైస్కూల్ నందు మధ్యాహ్న భోజనంను తనిఖీ

## విద్యా కమిటీ చైర్మన్ యం. నీరజ

**సైదాపురం మండలం మేజర్ న్యూస్** : సైదాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యా కమిటీ చైర్మన్ యం. నీరజ మధ్యాహ్నం భోజనం పథకాన్ని పాఠశాల యందు పరిశీలించడం జరిగింది. పాఠశాలలో మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం వండారా లేదా అని పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు యం. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిరోజు సబ్జెక్టు వైజ్ గా ఓ టీచర్ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించడం జరుగుతుందని సోమవారం వంతుగా కే.ఓబులమ్మ తెలుగు సబ్జెక్టు టీచర్ పరిశీలించడం పరిశీలించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ యం. నీరజ మెనూ ప్రకారం చేసినటువంటి కూరలను రుచి చూసి సంతృప్తి చెందారు. ఆమె మాట్లాడుతూ నాణ్యమైన భోజనమే అందించాలన్నారు అదేవిధంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి పాఠశాల పరిశుభ్రత గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో చర్చించి పరిసరాలను





శుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం అందుబాటులో ఉంచాలని తెలిపారు.

# అఖిల భారత అయ్యప్పధర్మ ప్రచార సభ




## ఆదివారం నాడు నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశం

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్ )** : అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నాడు నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని బీవీ నగర్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా శ్రీహరి రెడ్డి వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ శంకరాచార్యులు మరియు గౌరవ అతిథులుగా కే.నాగేశ్వరరావు,ఎన్ ఈ సి నెంబర్లు మరియు జోనల్ ఉపాధ్యక్షులు కె.మలాద్రి జోనల్ కార్యదర్శి కె. బ్రహ్మయ్య పాల్గొన్నారు.

అనంతరం ఎం. శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ.... ఏబి ఏపి నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు అందరము నరణం తోడు, నిలకల్ కేరళ జాతీయ కమిటీ వారి ఆధ్వర్యంలో నూతన అన్నదాన భవనానికి తమ వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా నూతన బ్రాంచ్ ఏర్పాటుకు కృషిచేసి ఏబిఏపి మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేశారు.

అదేవిధంగా మార్పులు, చేర్పులో నూతనంగా డి ఈ సి లిస్టు తయారు చేసి దీనిని జోనల్ ఉపాధ్యక్షులు కె. మాలాద్రి, కె. బ్రహ్మయ్య కి సమర్పించడం జరిగింది. అలాగే ఓగూరు వడ్డే పాలెం గ్రామం సీతారాంపురం మండలం వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య నూతన బ్రాంచ్ ఏర్పాటు చేసి దానికి సంబంధించిన ప్రతిమను జిల్లా కార్యదర్శి జి చిరంజీవి కి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాల్యాద్రి గురుస్వామి వారి ధర్మపత్ని మహాలక్ష్మి దంపతులు వారు వారి రాజరాజేశ్వరి నిలయం , 26-3-2553/1, వేదాయపాలెం(ఓల్డ్), అపార్ట్మెంట్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఒక గది నీ ఎ.బి.ఎ.పి. నెల్లూరు జిల్లా కార్యాలయం నకు ఉచితముగా కేటాయించడమైనది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ ఎం శ్రీహరి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా సెక్రటరీగా జి. చిరంజీవి జాయింట్ సెక్రటరీగా ఆనందరావు, ట్రెజరర్ గా చిరంజీవి పి ఆర్ ఓ దీననాద్ , జిల్లా ఎలక్ట్రిల్ మెంబెర్ కె.వెంకటేశ్వర్లు వాలంటరీ కమాండెంట్ జి.గిరిబాబు మరి కొంతమందిని ఈసీ నెంబర్లకు ఎన్నుకోవడం జరిగింది.

# నూతన మండల వ్యవసాయ అధికారిగా సురేష్ బాబు

**అనుమసముద్రంపేట, మేజర్ న్యూస్** : ఏఎస్ పేట మండలం నూతన మండల వ్యవసాయాధికారి గా ఎం.సురేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న టి. రజిని కోవూరు మండలం కు బదిలీపై వెళ్లారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో కలిగిరి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎం.సురేష్ బాబు,ఏఎస్ పేట మండల వ్యవసాయ అధికారిగా నియమితులయ్యారు.ఈ మెరకు బదిలీ పై విచ్చేసిన ఎం.సురేష్,ని మండలములోని వ్యవసాయ సహాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం, అందజేసి ఘనంగా సన్మానించారు.అలాగే జలదంకి మండలం నుండి బదిలీ పై మండలానికి వచ్చిన నూతన వ్యవసాయ విస్తరణాధికారి టి.మునెమ్మ,ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు భాగ్యలక్ష్మి ఏఈఓ,కె.శ్రీహరి,



ఎం.శ్రీనాథ్,జి.మోహనకృష్ణ, బి.ప్రసాద్, ఎస్.మంజుల,ఏ. సాయినాథ్, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్:** ఏఎస్ పేట మండలం గుంపర్లపాడు



గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని గుంపర్లపాడు గ్రామ ప్రజల సహకారంతో ప్రత్యేక కళ్యాణ మహోత్సవము,పూజా కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని ఆలయ కార్యనిర్వాహక ధర్మకర్త దూది సుబ్బయ్య తెలిపారు.ఈ ఆదివారం రాత్రి జరిగిన కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో చందన అలంకరణ,ధ్వజ ఆవరోహణ, గరుడసేవ నిర్వహించామన్నారు.అలాగే స్వామివారి కీర్తి ప్రాముఖ్యతను పూజారి భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భక్తులు భారీగా హాజరయ్యారు.

## నూతన వ్యవసాయ అధికారిగా హిమబిందు



**చేజర్ల, మేజర్ న్యూస్** : చేజర్ల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిగా పి.ఎస్ హిమబిందు బాధితులు స్వీకరించారు, సాధారణ బదిలీలు భాగముగా ఇక్కడ పని చేస్తున్న వ్యవసాయ అధికారి శశిధర్ సంఘం మండలంకి బదిలీ అవ్వగా నెల్లూరులో పనిచేస్తున్న హిమబిందు చేజర్ల మండలానికి బదిలీ అయి వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది వచ్చి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి.ఎస్ హిమబిందు మాట్లాడుతూ రైతులకు న్యాయమైన ఎరువులు పురుగు మందులు సకాలంలో అందేచేలా కృషి చేస్తానని తెలిపారు.అంతేకాకుండా అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ ఈ నెల 20 తేది లోపుల త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏయోస్. ఎల్. సుజాత, డి.వి. సుబ్బారావు, వి.ఎ.ఎస్.లు, వి.హెచ్.ఏ.లు పాల్గొన్నారు



## ఆగిపోయిన గృహ నిర్మాణాలకు బాధ్యులెవరు

### బిజెపి నేత మిడతల రమేష్

**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** : మనుబోలు హౌసింగ్ లేఔట్ లో గృహ నిర్మాణాలలో నిధుల దుర్వినియోగాన్ని పరిశీలించిన బిజెపి నేత మిడతల రమేష్ మనుబోలు లో హౌసింగ్ పక్కా గృహాలను బిజెపి నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ బేస్మెంట్ బిల్లులు చేసుకొని కాంట్రాక్టర్లు పనులు వదిలేశారు. కొన్ని బేస్మెంట్లలో ఫిల్లింగ్ చేయకుండా గోడలు నిర్మించకుండా బిల్లులు చేసుకొని వదిలేసారు. కొన్ని గృహాలకు పిల్లర్లకు కమ్ములు స్లాబ్ లెవల్ కి నిర్మించాల్సి ఉంటే స్టీల్ వెతుకు వెళ్లి పనులు ఆపేశారు.. ఆ స్టీలు ఎక్కడ ఉందో అధికారులకు తెలియదు. కాంట్రాక్టర్ల కు తెలియదు. లబ్ధిదారులకు తెలియదు. కొండూరు లో అసైన్మెంట్ భూములను అధిక రేట్లకు కొనుగోలు చేసి లేఅవుట్ నిర్మించడంలో చూపిన శ్రద్ధ ఇళ్ల నిర్మాణం పై అధికారులు చూపలేదు. బేస్మెంట్ల స్థాయిలోనే గృహాలు ఆగిపోయి ఉన్నాయి. హౌసింగ్ అక్రమాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి త్వరలో తీసుకువెళ్లనట్లు మిడతల రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బోలా శ్రీనివాసరావు. సుధాకర్. రాజశేఖర్. లక్ష్మణరావు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ - ఈ-కెవైసీ తప్పనిసరి



**వెంకటాచలం మేజర్ న్యూస్** : వెంకటాచలం మండలంలోని రైతులు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల ప్రయోజనాల కోసం తప్పనిసరిగా ఈ -కె వైసీ చేయించుకోవాలి. అర్హులైన వారికి రూ.20,000/- మూడువిడతల్లో జమ కానుంది.రైతులు తమ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి వెంటనే ఈ -కె వైసీ చేయించుకోవాలి.అలాగే, రేపటి నుంచి "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ప్రారంభం కానుంది. 18 జూన్ 2025న నెల్లూరులో వ్యవసాయ పరికరాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. యాంత్రీకరణ పథకం లబ్ధిదారులు తప్పకుండా పాల్గొనాలి.

## తహసిల్దార్ ను కలిసిన టిడిపి నేతలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్:** ఏఎస్ పేట మండల నూతన తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కే అనిల్ కుమార్ ను ఏఎస్ పేట మండలంలోని టిడిపి నేతలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలపై తాహసిల్దార్ తో చర్చించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మాజీ రాజవోలు సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి టిడిపిమండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి మండల టిడిపినాయకులు షేక్ జిలాని భాష ఏ సుబ్బారెడ్డి గొల్లప్రోలు నరసయ్య షేక్ ఖాదర్ బాషా షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు అవార్డు గ్రహీత అంబటి నటరాజ్‌కు సత్కారం




**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రపతి బంగారు పతక గ్రహీత తెలంగాణ రాష్ట్ర మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్‌ను కావలి రెడ్ క్రాస్ రోడ్ల సోమవారం ఘనంగా సత్కరించారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా ఆహ్వానించారు. కావలి వారి అనుభవాల ద్వారా కావలి రెడ్‌క్రాస్ స్కీంకు ప్రేరణ కల్పించే ప్రయత్నం చేసేందుకు కావలి రెక్టాస్ వైస్ చైర్మన్ డాక్టర్: బెజవాడ రవికుమార్ తెలిపారు. అంతే కాకుండా నటరాజ్ సుమారు 161 సార్లు రక్తదానం చేశారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్‌క్రాస్ ఆర్డిఓ మాట్లాడుతూ, ప్రపంచ రక్త దాతలు సందర్భంగా అవార్డులు సాధించిన టీం సేవియర్స్ ఐఎంఎ విశ్వదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రెడ్‌క్రాస్ రక్తక్రేంద నిర్వాహకుల ను ఘనంగా అభినందించారు. తనకు గత 30 సంవత్సరాల నుండి నటరాజ్ తో పరిచయం ఉందని భారీ రక్తదాన శిబిరాల నిర్వహణలో అత్యంత అనుభవం కలిగిన వారిని తెలిపారు. 2006వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర మంత్రి కేఈ కృష్ణమూర్తి సోదరుడు కే.ఈ. ప్రభాకర్ జన్మదిన సందర్భంగా కర్నూల్‌లో సుమారు 6500 మందితో రక్తదానం శిబిరాన్ని నిర్వహించి ప్రపంచ రికార్డును సృష్టించారని తెలిపారు. ఈ సందర్భంగా లయన్ అంబటి నటరాజ్ మాట్లాడుతూ.. 2022-23వ సంవత్సరముగాను రాష్ట్ర పతి ద్రౌపది ముర్మ నుండి బంగారు పతకం అందుకున్నానని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మిగతా రెకార్ళ్నతో పోల్చుకుంటే కావలి బ్రాంచ్ అన్ని సేవా కార్యక్రమాల్లో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర పతి ద్రౌపది ముర్మ సలహా మేరకు తనలాంటి రక్తదాతను తయారు చేయాలని అనుకుంటే ఎక్కువసార్లు రక్తదానం చేసిన వారు కావలిలో ఎక్కువమంది ఉన్నారని తెలిపారు. వారందరికీ తన సహకారం గుర్తింపు అందిస్తానని అన్నారు.

రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యులు నటరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ పాలక మండల్ సభ్యులు కలికీ. శ్రీహరి రెడ్డి, కావలి రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కే.హరినారపురెడ్డి కోశాధికారి అరికట్ల మధుసూదన్ రావు పాలకమండ సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, ఎం.ప్రణీత్ సభ్యులు డాక్టర్ టి.రమ్య, ఎం.జమున పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు పుస్తకాల పంపిణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఉదయగిరి, సీతారామపురం మండలాలకు సంబంధించిన ఆంగన్వాడీ కేంద్రాలకు సోమవారం కార్యాలయంలో సీడీపీవో సునీత పీ-1.2 పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటల ద్వారా కార్యకర్తలు విద్యాబోధన చేయాలన్నారు. ప్రీస్కూల్ చిన్నారుల సంఖ్యను పెంచాలన్నారు. కేంద్రాలను చిన్నారులు ఆకర్షించేలా తీర్చిదిద్దాలన్నారు. విధుల్లో అలసత్వం వహించరాదని, కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు షేక్ షాను, తేజస్విని, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాదర్ బాషా మృతి విచారకరం : ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

**కావలి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాదర్బాషా ఆకస్మిక మరణం విచారకరమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఖాదంబాషా ఆకస్మిక మృతి చెందిన వార్త విని దిగ్భ్రాతికి గురయ్యానని తెలిపారు. కావలి జండా చెట్టు దర్గా ప్రెసిడెంట్‌గా 3సార్లు ఖాదర్ బాషా సేవలందించారని, కావలి పట్టణంలో టీడీపీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశారని, మైనార్టీ వర్గాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించు కున్న వ్యక్తి ఖాదర్బాషా అని తెలిపారు. తను పాత్రికేయరంగంలో కూడా మంచి ప్రతిభను సాధించి ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారిధిగా పనిచేసే మంచి సేవలో అందించారని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# సింధూరం పుస్తక పరిచయ, పుస్తకావిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హెూమ్‌లో ఆదివారం రాత్రి కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రచయితలు ఉన్నం వెంకటేశ్వర్లు, ఉషా దంపతులు రచించిన 'సింధూరం' పుస్తకాన్ని ప్రముఖ వైద్యులు, కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వక్తలు వి.చెంచయ్య, ఎస్.స్వర్ణలత, బి.శ్రీదేవి, టి. పోతురాజు మాట్లాడుతూ.. కారల్ మార్క్స్ యొక్క 'దాస్ క్యాపిటల్ 'గ్రంధాన్ని కవిత్వ రూపములో వ్రాయడమనేది ఒక "సాహసోపేతమైన చర్య" అని రచయితలను అభినందించారు. 'సింధూరం' పుస్తకం మానవ పరిణామ క్రమంలో ధనిక, పేద వర్గాలు ఏవిధంగా ఉత్పన్నమైనాయో, శ్రమ దోపిడీ ఏవిధంగా జరుగుతుందో' తదితర అంశాలన్నింటిని క్షుణ్ణంగా పద్యరూపంలో ముద్రించబడిందన్నారు. కావున ఈ పుస్తకాన్ని ప్రజలకు అవగాహన నిమిత్తమై ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కావలి పట్టణ జెవివి ఉపాధ్యక్షులు, రెడ్‌క్రాస్ బాధ్యులు కె.హరినారపరెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో కావలి పట్టణ జెవివి సెక్రటరి గాదిరెడ్డి, హరినాథ్, కోశాధికారి టి. సుబ్బరామశర్మ, జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు జి. కళ్యాణి, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కిలారి. వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పొన్నగంటి. మాధవ, అశోక్, జెవివి సంయుక్త కార్యదర్శులు శ్రీకర్ల. వెంకయ్య, సి.కల్లయ్య, ఉపాధ్యక్షులు కె. నారాయణ, మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్, బాబ్జి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ సోమవారం మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు తహసీల్దారు రాంమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వీఆర్‌ఎలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వీఆర్‌ఎలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలన్నారు. అరకొర వేతనంతో పని చేస్తున్న తమకు కుటుంబ పోషణ కూడా భారమైంద న్నారు. వెంటనే వీఆర్‌ఎలకు పేస్కేలు అమలు చేసి, అర్హత కలిగిన వీఆర్ ఏలకు పదోన్నతులు కల్పించాలని, నామినీలుగా పని చేస్తున్న వారికి వీఆర్వేలుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్వేలు దుగ్గయ్య, పిచ్చయ్య, కొండయ్య, శేషయ్య, హుస్సేనా బాషా, అంజవస్మి. వెంగయ్య నారాయణ, లింగయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో తప్పిదాలను సరి చేయాలని నిరసన



**ఉదయగిరి, మేజర్ న్యూస్:** స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం రీ సర్వేలో తప్పిదాలను సరి చేయాలని మండలంలోని ఆర్లపడియ పంచాయతీ కోటాయపల్లి గ్రామానికి చెందిన రైతులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన రీ సర్వేలో వాస్తవమైన పట్టాదారుడు కాకుండా సంబంధంలేని వ్యక్తుల పేర్లను, ఫోటోలను నమోదు చేయడంతోపాటు విస్తీర్ణాలను తగ్గించారన్నారు. అనేకమార్లు సంబంధిత అధికారులను కలిసి విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. అలాగే రహదారులు, సమాధులు, పెద్దపెద్ద వృక్షాలు తొలగించడంతోపాటు వాగుపోరంబోకు భూమికి ఇతరులకు పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు ఏం లాభం పొంది ఇలా చేశారో అర్థం కావడంలేదన్నారు. అధికారుల తప్పిదాల వల్ల గ్రామాల్లో వివాదాలు తలెత్తి ఘర్షణలకు దారితీస్తుందన్నారు. జరిగిన తప్పిదాలపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారు రాంమోహనక్కు వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. స్పందించిన ఆయన విచారించి న్యాయం చేస్తామని రైతులకు హామీ తెలిపారు.

## ఎంపీడీవోను అభినందించిన కలెక్టర్ కార్తీక్



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు ఎంపీడీవో భవానిని నెల్లూరు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ అభినందించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోన దేవస్థానంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమాన్ని, అధికారులను సమీకరించటంలోనూ, తగిన ఏర్పాట్లను చేయటంలోనూ కృషి చేసినందుకు, యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావటంతో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కార్తిక్ రాపూరు ఎంపీడీఓ అభినందనలు తెలియజేశారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఉన్నారు.

## సామూహిక యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 21వ తేదీన అన్ని సచివాలయాల్లో నిర్వహించే సామూహిక యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో అప్పాజీ, తహసీల్దారు రాంమోహన్లు పేర్కొన్నారు. సోమ వారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సం సందర్భంగా విశాఖపట్నంలో దేశ ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయులు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. అందులో భాగంగా మండలంలోని అన్ని సచివాలయాల్లో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతిఒక్కరు హాజరు కావాలని వారు కోరారు.

## వైద్యఖర్చులకు ఆర్థికసాయం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణంపల్లి బీసీ కాలనీకి చెందిన తుపాకుల వెంకటసుబ్బయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో మన ఫౌండేషన్ అధినేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి సోమవారం తన ప్రతినిధులచే రూ.10 వేలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో మరికొంత ఆర్థికసాయం చేసేలా చర్యలు చేపడతామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా కుంకుమార్చన పూజలు

**ఉదయగిరి, మేజర్ న్యూస్:** మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీఅనంతపూరి గంగాభవాని ఉత్సవాల్లో భాగంగా రెండోరోజైన సోమవారం కుంకుమార్చన పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవారికి కాయాకర్పూరం, కుంకుమ, పసుపు తీసుకొని ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొన్నారు. అర్చకులు అమ్మవారిని పూజలతో విశేషంగా అలంకరించారు. కుంకుమార్చన పూజా కార్యక్రమంలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వాహనంలో ప్రతిష్టించి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు. భక్తులు అమ్మవారి వాహనం వెంట వారుకడవతో నీరుపోసి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి దంపతులు, టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్నదానం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రజలే ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తారు

## మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే భూస్థాపితం చేస్తారని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు సెంట్రల్ జైల్లో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, శాసనమండలి సభ్యులు మేరీగ మురళీధర్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. నారాయణస్వామి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వపు ఏడాదికాల పాలన జగన్మోహన్ రెడ్డికి మద్దతు ఇచ్చే వారిపై అక్రమ కేసులు పెట్టి హింసించడం తప్ప మరో దృక్పథం లేదన్నారు. గోవర్ధన్ రెడ్డిపై రోజుకో కేసు పెడుతూ జైలు నుండి బయటికి రాకుండా చేయాలనుకోవడం దారుణమన్నారు. న్యాయస్థానాలనుకు విజ్ఞప్తి.. అక్రమ కేసులను పరిశీలించి న్యాయవ్యవస్థను కాపాడాలని కోరారు. ప్రజల కోసం పనిచేయవలసిన ప్రభుత్వం ఒక నియంతృత్వ పాలనను సాగిస్తుందని, మాట్లాడితే కేసులు పెడుతున్నారని, ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ప్రజాదరణను చూసి కూటమి ప్రభుత్వానికి కడుపు మంట ఎక్కువైందన్నారు. కోర్టులను కూడా ఆశ్రయించలేని పేదవాళ్లపై కేసులు పెడుతున్నారని, ప్రభుత్వంలో ఎస్సీలపై దౌర్జన్యం చేసినా, అత్యాచారాలు జరిగినా ఎటువంటి స్పందన లేదని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఈ ప్రభుత్వంలో అవస్థలు పడుతున్నారని, జగన్మోహన్ రెడ్డి ప్రజలను నమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు వస్తే ప్రభుత్వం భూస్థాపితమవుతుందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.

# ఎమ్మెల్యే కోటంరెడ్డి మరో వినూత్న కార్యక్రమం

## రూ.7 కోట్లతో చంద్రన్న పార్కుల బాట
## మొత్తం 29 పార్కులకు మహర్దశ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతినిత్యం ప్రజల్లో ఉండే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రూరల్‌లో ఏడు కోట్ల రూపాయల వ్యయంతో 29 పార్కుల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి. అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈనెల 18,19, 20, తేదీలలో 3 రోజులు పాటు చంద్రన్న పార్కుల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి షెడ్యూల్ కూడా ఖరారైంది. ఇప్పటికే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 339 పనులకు సంబంధించి 41 కోట్ల రూపాయలతో పూర్తి చేసి రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. చంద్రన్న పల్లె పండుగ పూర్తి కావడంతో.. బుధవారం నుంచి చంద్రన్న పార్కుల బాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్ - ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 398 అర్జీలు



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారులు నాగశేఖర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 398 అర్జీలు :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 398 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 150, పోలీసు శాఖకు 52, మున్సిపల్‌శాఖకు సంబంధించి 30, సర్వేకు 51 పంచాయతీరాజ్‌శాఖకు 24, సివిల్ సప్లై శాఖకు సంబంధించి 14 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కరించడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

## సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలంలోని ముంగల దొరువు గ్రామంలో సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన సతీమణి శృతి రెడ్డి సోమవారం పర్యటించారు. ముందుగా వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సర కాలంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముంగలదొరువులో వీధిలైట్లు డ్రైనేజీ సమస్యలు ఇప్పటికే పరిష్కరించామన్నారు. స్మశానానికి వెళ్లే దారి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఒక్కటి ఒక్కటిగా నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే వృద్ధులకు పెన్షన్, దీపం పథకాలను అమలు చేసి తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేశారని సంతోషం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం క్రింద తల్లుల ఖాతాల్లో ప్రతి బిడ్డకి 15000 రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా నెరవేర్చి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు మొగలిగుంట పోతన, సర్పంచ్ చిట్టేటి కవిత, కొణతం రఘుబాబు, తెలుగు యువత మండల అధ్యక్షుడు గంగపట్నం సుధీర్‌బాబు, మన్నెం జితేంద్ర గౌడ్, చింత సీతారామయ్య, ముత్యాల శ్రీనివాసులు, చింతా సుమన్, గోపిరెడ్డి, వెంకటేశ్వర్లు, ముత్యాల గణేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# హౌసింగ్ విభాగం నిర్మాణ పనులను వేగవంతం చేయండి

## కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో హౌసింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా ఇంజనీరింగ్, హౌసింగ్, టిడ్కో విభాగాలతో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. అన్ని డివిజన్లలో తాగునీటి కుళాయి పన్నులను విధిగా వసూలు చేయాలని, విధుల నిర్వహణలో ప్రతి ఒక్క అమెనిటీస్ కార్యదర్శి ఉదయం 6 గంటలకు క్షేత్రస్థాయిలో ఉండి తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని, తాగునీటి కుళాయిల లీకేజీలను, విద్యుత్ వీధి దీపాలు క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయానికి వెలిగేలా పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ పరిధిలోని తాగునీటి కుళాయి కనెక్షన్లు, విద్యుత్ వీధిదీపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనధికార కుళాయిలను పన్ను పరిధిలోకి తీసుకురావాలని, వాటికి సంబంధించిన చలానాలను సచివాలయాలలోనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల వారీగా అవసరమైన ప్రాంతాలలో డ్రైను కాలువల నిర్మాణానికి ప్రణాళికలను సిద్ధం చేసేందుకు నివేదికలను రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఈఈ రహంతు జానీ, నగరపాలక సంస్థ, హౌసింగ్ విభాగాల ఈఈలు, డీఈ లు, ఏఈలు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** అనుమసముద్రం పేట మండలంలోని కావలి యడవల్లి గ్రామంలో మాజీ నెల్లూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు ఏలూరి మాల్యాద్రి నాయుడు ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకం అమలు ద్వారా పేద,బడుగు బలహీన ర్గాలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూర్చినందుకు కృతజ్ఞతతో ఏపీ సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లను స్కూల్ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సీజేఎఫ్ఎస్ లబ్ధిదారులకు హక్కు కల్పించాలి




ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు హరిజన అరుంధతియ గిరిజన బలహీనవర్గాల వారికి కేటాయించిన అసైన్మెంట్, పట్టా భూములను వ్యక్తిగతంగా సాగు చేసుకుంటూ జీవిస్తున్న పేద రైతులను గతంలో సీజేఎఫ్ఎస్‌లో సభ్యులుగా చేర్చి ప్రభుత్వమే సంస్థను నిర్వహిస్తూ వచ్చిందని, వారికి హక్కులు కల్పించాలని రైతు సంఘ నాయకులు కోరారు. వారు సోమవారం స్థానిక ఆర్డీవో బి.పావనిని కలిసి వినతిపత్రం అందచేశారు. 2018 వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం సిజెఎఫ్ఎస్‌ను రద్దుచేసి వ్యక్తిగత పట్టాలను మంజూరు చేస్తామని పేద రైతులకు హామీ ఇచ్చిందని, అందులో భాగంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 787 సిజెఎఫ్ఎస్ సంస్థలను రద్దు చేసిందన్నారు. జిల్లావ్యాప్తంగా అందులోని కొంత మంది రైతులకు వ్యక్తిగత పట్టాలను మంజూరు చేసిందన్నారు. ఆత్మకూరు సిజెఎఫ్ఎస్‌లో సభ్యులుగా ఉన్న బలహీన వర్గాలకు చెందిన 100 కుటుంబాల వారికి పట్టాలను మంజూరు చేయలేదని, పలు పర్యాయాలు రెవిన్యూ అధికారులను సంప్రదించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఆత్మకూరు శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి నిరుపయోగంగా ఉన్న నీటి వనరులకు చెందిన భూములలో ఇల్లు నిర్మించుకున్నప్పటికీ వ్యవసాయం చేసుకుంటున్నప్పటికీ వారందరినీ గుర్తించి వారికి పట్టాలను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి చెప్పడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆత్మకూరు రద్దయిన సీజేఎఫ్ఎస్ సంస్థ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు కమిటీ నేతృత్వంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా మొత్తం పరిస్థితిని వివరిస్తున్నామని, మంత్రి సూచనల మేరకు అనుభవిస్తున్న భూములను రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు రైతు సంఘం కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్, సీజేఎఫ్ఎస్ సంస్థ సభ్యులు హాజరత్తమ్మ, కొండా వెంకటేశ్వర్లు, వెంకటయ్య పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి శ్యాంసుందర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరుకు చెందిన డాక్టర్ బండి శ్యాంసుందర్ రావును నియమించారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బండి శ్యాంసుందర్ మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## తహసిల్దారును సన్మానించిన జర్నలిస్ట్ నాయకుడు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు తహసిల్దారుగా ఇటీవల నూతనంగా భాధ్యతలు స్వీకరించిన పి.పద్మజాకుమారిని సోమవారం శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు, ఎల్ఆర్‌పల్లి ఉన్నతపాఠశాల ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మెన్, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆత్మకూరు తహశిల్దారుగా నియమితులుకావడం సంతోషదాయకమని, ప్రత్యేకశ్రద్ధతో రెవిన్యూ, ఇతర ప్రజాసమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరామానాట్య మండలి కార్యవర్గ సభ్యుడు దేవరపాటి చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దారును సన్మానించిన టిడిపి నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో ఇటీవల నూతనంగా తహశిల్దారుగా భాధ్యతలు స్వీకరించిన పి.పద్మజాకుమారిని సోమవారం తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్‌నుండి బదిలీపై వచ్చిన తహశిల్దారు పద్మజకుమారిని మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆమెకు అభినందనలు తెలిపారు. ఆత్మకూరు మండలంలో రైతులకు సంబంధించి అనేక సమస్యలున్నాయని, వాటిని పరిశీలించి వేగవంతంగా పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని చౌదరి కోరారు. విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణసహకారమందిస్తామని పెంచలచౌదరి హామీ ఇచ్చారు. వారికి తహశిల్దారు ధన్యవాదాలు తెలిపారు.



ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మద్దినేని నారాయణ, పేర్నాటి మాల్యాద్రిరెడ్డి, బండారుపల్లి సర్పంచ్ ఇప్పగుంట పెంచలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# 143 హామీలు గుప్పించి చంద్రబాబు ప్రజలను నిలువునా మోసం చేశారు

### ఎమ్మెల్సీ పర్వత రెడ్డి విమర్శ

**నెల్లూరు, మేజర్‌న్యూస్:** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో నగర నియోజకవర్గ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం.. పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి.కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలు గుప్పించి ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో అలాగే వైఎస్ఆర్సిపి నేతలపై చేస్తున్న దాడులను పుస్తకంలో వివరించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను.అలాగే కూటమి ప్రభుత్వ వైఎస్ఆర్సిపి నేతలపై చేస్తున్న ఆకృత్యాలను ప్రజలకు తెలియజేసేందుకు జగన్ అంటే నమ్మకం.చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ గా మారారని తెలిపారు. మొదట మామను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు ఈరోజు 5 కోట్ల ఆంధ్రులను వెన్నుపోటు పొడిచారని అన్నారు. 5 కోట్ల ఆంధ్రులను చంద్రబాబు వెన్నుపోటు పొడిచిన విధానాన్ని.. ప్రతి అంశాన్ని పుస్తకంలో పొందుపరిచి పుస్తక ఆవిష్కరణ నిర్వహించామని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన సమయంలో కోవిడ్ లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రజలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని గుర్తు చేశారు. మంచి పరిపాలన దక్షిత కలిగిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఆకట్టుకున్నారని తెలిపారు. అంతటి సంక్షేమ పాలనందించినప్పటికీ జగన్మోహన్ రెడ్డి గారికి ప్రజలు 11 సీట్లు ఇచ్చినప్పటికీ ఎన్నికల తర్వాత మూడో



రోజు నుంచే ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండి సేవలందించాలని తెలిపారని అన్నారు చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి.. ప్రజలను దగా చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.మొన్న చంద్రబాబు మాటల్లో తల్లికి వందనం అమలు చేశామని ఇంకా అన్ని పథకాలు ఇచ్చేసినట్లే అని మాట్లాడుతూ%అ% ఎవరైనా మళ్లీ పథకాల గురించి అడిగితే వారి నాలుక కోస్తా అని చెప్పబోయి వారికి నాలుక మందం అని సవరించుకుని మాట్లాడిన చంద్రబాబు మాటలు ఆయన నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు. చంద్రబాబు నాయుడుకి ప్రజల పట్ల ఇంత చిన్నచూపా అని ఈరోజు ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి గారు మహిళలకు సంబంధించి చేయూత, ఆసరా, కాపు నేస్తం పథకాలు అందిస్తే చంద్రబాబు నాయుడు ఆడబిడ్డ నిధి ఇస్తామని ప్రజలను మోసం చేశారని అన్నారు. అలాగే నిరుద్యోగ భృతి, రైతు భరోసా,ఉచిత బస్సు ప్రయాణం.50 సంవత్సరాలు దాటిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ. మహిళలందరికీ పెన్షన్లు ఇలా 143 హామీలు ఇచ్చి ఈరోజు ఒకే ఒక్క హామీ అమలు చేసి. చంద్రబాబు చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మాత్రమే అధికారులు పనిచేయాలని.. ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉండి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి మాటలు సరికాదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ జగనన్న అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని ఆవిష్కరించామని తెలిపారు. ఈ పుస్తకాన్ని.. కావాలనుకున్నవారు దీనిపై ఉన్న క్యూఆర్ కోడ్ ను. స్కాన్ చేసి. డౌన్లోడ్ చేసుకుంటే పూర్తిస్థాయిలో టోటల్ బుక్లెట్ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల అక్రమ రవాణాను అరికట్టాలి

## వాహనాలను పట్టుకున్న జనసేన - జనసేన ఇన్‌చార్జ్ శ్రీధర్





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** చికెన్‌వ్యర్థాల అక్రమ రవాణాలను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ కోరారు. సోమవారం జనసేన నాయకులు ఆత్మకూరు మండలం వాసిలి సమీపంలో అక్రమంగా చికెన్‌వ్యర్థాలను తరలిస్తున్న వాహనాలను పట్టుకొని అడ్డగించి పోలీసులకు సమాచారమివ్వగా వారు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారు స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావనికి ఒక వినతి పత్రం అందజేసి వివరాలు తెలిపారు. గత సోమవారం కూడా ఆయన స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావనికి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఎలాంటి చర్యలు లేనందున వారు మాటువేసి అక్రమంగా చికెన్‌వ్యర్థాలను తరలిస్తున్న వాహనాలను అడ్డుకొన్న అనంతరం ఆర్డీవో పావనిని కలిసి పరిస్థితి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా చేపలచెరువులు ఏర్పాటుచేసి చేపలను పెంచుతున్నారన్నారు. చేపలమేతకొరకు కర్నాటక, తమిళనాడు నుండి చికెన్‌వ్యర్థాలు అక్రమ రవాణా నిత్యకృత్యంగా యధేచ్ఛగా సాగుతుందన్నారు. ఈ చెరువుల్లో పెంచే రూప్‌చంద్, ఫంగస్ చేపలు చికెన్‌వ్యర్థాలు తిని తట్టుకోగల శక్తి కలవని ఆయన పేర్కొన్నారు. ఈ చేపలు తినే ప్రజల ఆరోగ్యానికి ఎంతో హానికరమని శ్రీధర్ తెలిపారు. 2016లో వచ్చిన జివో నెంబర్ 56 ప్రకారం చేపల మేతకు చికెన్ వ్యర్థాలను వాడడం నిషేదించారని, అయినా చికెన్‌వ్యర్థాల రవాణా జరుగుతుందని పేర్కొన్నారు. దీనివలన క్యాన్సర్, లివర్ సంబంధ వ్యాధులు సోకే ప్రమాదం మెండుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పణంగాపెట్టి నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న చికెన్ వ్యర్థాల అక్రమ రవాణా మాఫియాను అరిక ట్టాలని శ్రీధర్ ఆర్డీవో పావనికి విజ్ఞప్తిచేశారు. చికెన్‌వ్యర్థాల వినియోగం అత్యంత ఆందోళనకరంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కాబట్టి సత్వర చర్యలు తీసుకోవాలని శ్రీధర్ కోరారు. అనంతరం స్తానిక డిఎస్‌పి వేణుగోపాల్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బండి అనిల్‌రాయల్, డబ్బుగొట్టు నాగరా జు యాదవ్, మదన్‌కుమార్ యాదవ్, తోట భాస్కరయ్య, రాఘవేంద్ర, పాతపాటి ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ కార్యక్రమంలో దేశం నాయకుడు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తల్లికివందనం నగదు జమకాని తల్లుల సమస్యలు పరిశీలించి పరిష్కరించాలని ఆత్మకూరు నియోజకవర్గ తెలుగు దేశం వడ్డెర సాధికార సమితి కన్వీనర్ చల్లా మాల్యాద్రి అధికారులను కోరారు. సోమవారం మండలంలోని బట్టేపాడులోని సచివాలయంలో నిర్వహించిన తల్లికివందనం గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వం అర్హులందరికీ తల్లికివందనం పథకం ద్వారా నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసిందని, ఏదేని చిన్నపాటి పొరపాట్లున్న తల్లుల ఖాతాలకు నగదు జమకాలేదన్నారు. అలాంటి వారి వివరాలను సేకరించి పొరపాట్లను సరి చేసి పంపాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. సిబ్బంది అలాంటి తల్లుల వివరాలను సేకరించాలని, సత్వరమే పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని మాల్యాద్రి కోరారు. నగదు జమ కాని తల్లులు ఆందోళన చెందరాదని, అన్నింటిని సరిచేసి నగదు జమయ్యేలా చర్యలు తీసుకుంటారని ఆయన తల్లులకు వివరించారు.

# భారతి సంగీత విద్యాలయంలో కోలాహలంగా ప్రారంభోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని శ్రీ భారతి సంగీత, నృత్యవిద్యాలయ ఆర్గనైజర్ కె.అపర్ణాచక్రవర్తి ఆధ్వర్యంలో సంగీత,నృత్య తరగతుల ప్రారంభోత్సవ వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. ఆమె ఆధ్వర్యంలో నాలుగేళ్ళుగా శ్రీభారతిసంగీత,నృత్య విద్యాలయం ఏర్పాటుచేసి అనేకమందికి తర్ఫీదునిచ్చారు. ఆమెకు నాట్యప్రవీణ అవార్డుతో గౌరవపురస్కారం కూడా లభించింది. గురువందన నృత్యోతవంలో భాగంగా శ్రీ మయూరి నృత్యాలయ సాంస్కృతికసేవాసంస్థ హైదరాబాదులోని రవీంద్రభారతిలో నృత్యోత్సవ కార్యక్రమం నిర్వహించగా రెండు రాష్ట్రాలకు చెందిన పలువురు పాల్గొనగా ఆత్మకూరుకు చెందిన శ్రీభారతిసంగీ, నృత్య విద్యాలయం ఆర్గనైజర్ కె.అపర్ణ ఆధ్వర్యంలో డ్యాన్సమాస్టర్ ఆనంద్, నృత్యంలో తర్ఫీదు పొందిన వారు పాల్గొన్నారు. ఈ వేదికపై ఆత్మకూరుకు చెందిన భారతివిద్యాలయంలో తర్ఫీదుపొందిన కళాకారులు అపర్ణ ఆధ్వర్యంలో నృత్యప్రదర్శన ప్రదర్శించారు. అత్యద్భుతంగా ప్రదర్శించడంతో



సంస్థ నిర్వాహకురాలు అపర్ణకు నాట్య ప్రవీణ అవార్డుతో సత్కరించి ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. డ్యాన్స్‌మాస్టర్ ఆనంద్‌కు కూడా అవార్డు బహూకరించడంతోపాటు నృత్య ప్రదర్శన గావించిన వారికి నాట్యకిరణ అవార్డులను బహేకరించారు. నాలుగేళ్ళుగా శ్రీభారతి సంగీత, నృత్య విద్యాలయాన్ని నిర్వహిస్తున్న అపర్ణ అనేక మందికి సంగీతం, నృత్యంలో తర్ఫీదునిచ్చారు. వివిద స్తాయిల్లో వారు ప్రదర్శనలివ్వడంతోపాటు ఉమ్మడి తెలుగురాష్ట్రా ప్రధాన కేంద్రమూన హైదరాబాదులోని రవీంద్రభారతిలో వారు తమ నృత్యం ద్వారా విశేష ప్రతిభ చూపడంతో వారికి ఈ గౌరవపురస్కారం లభించింది. కూచిపూడి నాట్య గురువు, కేంద్ర సంగీత,నాటక అకాడమి సభ్యురాలు ఎస్.పి.భారతి , తెలంగాణా రాష్ట్ర వెనుకబడినతరగతుల కమీషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, వనపర్తిజిల్లా అడిషనల్ ఎస్‌పి రామ్‌దాస్‌తేజావత్, యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మినారాయణ, ప్రముఖ సినీనటి రాగిణి, సీనియర్ జర్నలిస్ట్ నస్రీన్‌భాన్,నాట్యరత్న, మయూరి నాట్య నిలయం ప్రతినిధి శ్రీదేవి, మయూరి నృత్యాలయ డైరెక్టర్ నాట్యకిన్నెర నందితరాజనాల, ఆర్గనైజర్ రామ్‌కుమార్‌లు తదితరులు అతిధులుగా పాల్గొన్ని అపర్ణాచక్రవర్తికి నాట్యప్రవీణ, నృత్యకులకు న్యాకిరణ్ అవార్డులను బహూకరించారు. కాగా ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమాలతోపాటు ఆన్‌లైన్‌లో నృత్య పోటీల్లో కూడా ఈ విద్యాలయం శిక్షకులు పాల్గొని అత్యంత ప్రతిభ చూపారు. న్యాయనిర్ణేతగా నెల్లూరు మ్యూజిక్‌కాలేజి మ్యూజిక్‌లెక్చరర్ తిరుపతమ్మ పాల్గొన్నారు. నృత్యం ప్రదర్శించి ప్రతిభ చూపిన చిన్నారులకు అతిధులుచేతులమీదుగా బహుమతీప్రధానం గావించారు. బహుమతులను స్థానిక శ్రీశేషసాయి పెన్‌కార్నర్ అండ్ స్టేషనరి అధినేత చక్రవర్తి సమకూర్చారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ హైస్కూల్ ఉపాధ్యాయుడు, మేకప్‌మెన్, శ్రీరామానాట్యమండలి కోశాధికారి పి.చాంద్‌బాషా, సీనియర్లు జి.దీపిక, ఆద్య, మనస్విని, జూనియర్స్ జి.గీతిక, వీణావాగ్దేవి, మోహనలౌక్య తదితరులు పాల్గొన్నారు.



